బీఈడీ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాల కోసం ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 18లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 21లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని పేర్కొన్నారు. రూ.300 అపరాధ రుసుముతో 25 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

'వీసీల నియామకంలో జాప్యం తగదు'

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 14: రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్ల నియామకాలలో జాప్యం చేయడం తగదని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పృథ్వీ తేజ అన్నారు. వర్సిటీలకు నియమించిన ఇన్‌చార్జి వీసీల పదవీ కాలం సైతం దగ్గర పడుతున్నా నేటికీ సెర్చ్ కమిటీల సమావేశం జరపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని మండిపడ్డారు. గతంలో వర్సిటీల వీసీ పదవీ కాలం ముగియకముందే సెర్చ్ కమిటీ ఏర్పాటు చేసి, నూతన వీసీలను ఎంపిక చేసేవారని గుర్తు చేశారు.

డబుల్ ఇండ్లలో వేగం పెంచాలి

- లబ్ధిదారులకు త్వరలోనే ఇండ్లను అందించేందుకు చర్యలు
- రెండో వార్డులో అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఇండ్ల పరిశీలన

రెండో వార్డు సిల్వర్ కాంపౌండ్‌లో స్థానిక నేతలతో కలిసి డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

మారేడ్‌పల్లి, జూన్ 14 : కంటోన్మెంట్ నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం రెండో వార్డు రసూల్‌పురా సిల్వర్ కాంపౌండ్, నారాయణ జోపుడి బస్తీల్లోని డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులను స్థానిక నేతలు ముప్పిడి గోపాల్, నరేష్‌లతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిల్వర్ కాంపౌండ్‌లోని నిర్మాణంలో ఉన్న 56 ఇండ్లతో పాటు మరో 16 ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలను విడుతల వారీగా నెరవేరుస్తానని, తనపై నమ్మకంతో గెలిపించినందుకు, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీరుస్తానని అన్నారు. కార్యక్రమంలో తౌఫిక్, బాలరాజ్, రఫిక్, రావుఫ్, సాగర్, శ్రీనివాస్, వేణు, సాయి, బద్రియాదవ్, నయూం, మల్లేష్, యాదగిరి, సంతోష్ యాదవ్, రమేష్, రాజు, ప్రభాకర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఈ మేరకు న్యూ బోయిన్‌పల్లిలోని పెన్షన్ లేన్‌లో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్‌తో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించారు. ఈ క్రమంలో బోయిన్‌పల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ఒకటో వార్డు నుంచి మూడు వేలకు పైగా మెజార్టీ అందజేశారని, తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సిరాజ్, ముప్పిడి మధుకర్, ప్రభుగుప్త, షకీబ్ హుస్సేన్, చోటు, మౌలా, ముస్లిం బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీని నియంత్రించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కాంపల్లి శ్రీనివాస్

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 14: రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలు ఫీజుల పేరుతో విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతున్నాయని సీపీఐ సికింద్రాబాద్ నియోజకవర్గ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ప్రైవేటు పాఠశాలలు కొనసాగిస్తున్న దోపిడీకి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు.
సికింద్రాబాద్ నియోజకవర్గ సీపీఐ ముఖ్య నాయకుల సమావేశాన్ని తార్నాక డివిజన్ నఫీజ్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులు సమస్యలకు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బడులను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18నుంచి 26 వరకు ప్రభుత్వ బడుల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కొమరెల్లి బాబు, గౌరీనాగరాజు, యాకూబ్, సయ్యద్ గౌస్, హుస్సేన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

లష్కర్ బోనాలను ఘనంగా నిర్వహించాలి

సమావేశంలో పాల్గొన్న దక్కన్ మానవసేవా సమితి సభ్యుల బృందం

బేగంపేట్, జూన్ 14: జూలై 21,22 తేదీల్లో జరిగే లష్కర్ బోనాల జాతరను ప్రభుత్వం వైభవంగా నిర్వహించాలని సికింద్రాబాద్ దక్కన్ మానవ సేవా సమితి సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జనరల్ బజార్‌లోని వారి కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో సభ్యులు పాల్గొని జాతర నిర్వహణపై చర్చించారు. జంట నగరాల్లోని దేవాలయాలకు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించాలని కోరారు. ఈ క్రమంలో నూతన వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొంకా రఘు మోహన్‌రావును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీకే నర్సింగ్‌రావు, డి దయానంద్, విమల్‌కుమార్, రమేష్, విశాల్, గిరి, వసుందరమోహన్, ఎడ్ల రాజ్‌కుమార్, కాటా రం నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ఓయూ విద్యార్థులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 14: ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు తక్షణమే హెల్త్‌కార్డులు మంజూరు చేసి, ప్రైవేటు, ప్రభుత్వ దవాఖానలో రూ.రెండు లక్షల మేరకు చికిత్స అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఓయూ విద్యార్థులకు ఆర్టీసీ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ పరిస్థితుల్లో వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యూనివర్సిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స కోసం బెడ్, ఇతర సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. హెల్త్ సెంటర్‌లో కన్సల్టెంట్ వైద్యులు, వారి ఫోన్ నెంబర్లు, అందుబాటులో ఉండే సమయాలు విద్యార్థులకు తెలిసేలా నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎల్లవేళలా ఒక డాక్టర్ అత్యవసర సేవల నిమిత్తం అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నేతలు అలివేలి రాజు, దృహన్, లింగ, రాజశేఖర్, జైవీర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

ఆటో డ్రైవర్లకు యూనిఫాంలు అందించిన ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఏసీపీ శంకర్రాజు తదితరులు

బేగంపేట్, జూన్ 14: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్రాజు సూచించారు. శుక్రవారం గోపాలపురం పరిధిలో సుమారు 150 మంది ఆటోడ్రైవర్‌లకు ఉచితంగా యూనిఫాంలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆటో డ్రైవర్‌లు యూనిఫాం తప్పక ధరించాలని అలాగే డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పక కలిగి ఉండాలని చెప్పారు. అతివేగం ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి ఆటో నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, జూన్ 14: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఘట్‌కేసర్–చర్లపల్లి రైల్వేస్టేషన్ల మధ్య శుక్రవారం ఉదయం 8 గంటలకు గుర్తు తెలియని ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వయసు సుమారు 25–30 సంవత్సరాలు ఉంటాయని, ఒంటిపై పింక్,బ్లూ కలర్ చొక్కా, గ్రీన్ కలర్ ట్రాక్ ఫ్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు వెల్లడించారు. మృతుడి సంబంధికులు ఎవరైనా ఉంటే సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి నివాళి

ఇటీవల మరణించిన తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ 5 రోజుల కార్యక్రమం శుక్రవారం మారేడ్‌పల్లి రాధికా కాలనీలోని ఆయన నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పలువురు ప్రముఖులు శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్, తలసాని మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, స్కై లాబ్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్ తదితరులు ఉన్నారు.
– మారేడ్‌పల్లి, జూన్ 14

భోజన ప్యాకెట్ల పంపిణీ

ఎన్ఎంఎస్ కార్ డీలర్ సయ్యద్ సజ్జాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం అన్నార్తులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. సనత్‌నగర్ ఈఎస్ఐ, ఎర్రగడ్డ ఛాతి వ్యాధుల చికిత్సాలయంతో పాటు పలు మసీదులు, ఆలయాల వద్ద అన్నార్తులకు ఈ భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆకలి తీర్చేందుకు సరైన సదుపాయాలు అందుబాటులో లేని ఆసుపత్రుల్లో రోగుల సహాయార్థం భోజన ప్యాకెట్లను పంపిణీ చేయడం అభినందనీయమని నగర కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహ్మద్ హుస్సేన్ సయ్యద్ సజ్జాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌సుందర్, నవీద్, సమీర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.
– అమీర్‌పేట్, జూన్ 14

తిరుమలగిరి చెరువు పనులు పరిశీలన

తిరుమలగిరి చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న కంటోన్మెంట్ బోర్డు బ్రిగేడియర్ సోమ శంకర్,సీఈఓ మధుకర్ నాయక్

బొల్లారం,జూన్ 14:కంటోన్మెంట్ ఏడో వార్డు మలనీ ఎన్‌క్లేవ్‌లో ఉన్న తిరుమలగిరి చెరువు సుందరీకరణ పనులను శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు బ్రిగేడియర్ సోమశంకర్, సీఈఓ మధుకర్ నాయక్‌తో కలిసి పరిశీలించారు.వర్షాకాలంలో చుట్టు పక్కన ఉన్న బస్తీ,కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బోర్డు ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల సందర్శన

రెండో వార్డు రసూల్‌పురా బేగంపేట్ పోలీస్ లైన్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను స్థానికులతో కలిసి శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల పై కప్పును చూసి సంబంధిత అధికారితో పాటు కాంట్రాక్టర్‌తో ఫోన్లో మాట్లాడుతూ నాణ్యమైన పనులను చేపట్టాలని కోరారు. – మారేడ్‌పల్లి

విద్యార్థులు బాగా చదవాలి

బడిబాట కార్యక్రమం,నోట్ పుస్తకాల పంపిణీలో పలువురు వక్తలు

భోలక్‌పూర్ స్కూల్‌లో కొత్తగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరభాస్యం చేయించిన కార్పొరేటర్ హేమలత

బన్సీలాల్‌పేట్, జూన్ 13 : భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం కొత్తగా ఎల్ కేజీలో చేరిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత హాజరయ్యారు. విద్యార్థుల చేత అక్షరాలు దిద్దించారు. తల్లిదండ్రులకు, చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు లూర్డు మేరి, లక్ష్మీశ్రీదేవి, సునీత, పరశురామ్, బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, కమల్‌కుమార్, ప్రేమ్‌కుమార్, లక్ష్మీనారాయణ, రమేశ్, శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

● విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

బన్సీలాల్‌పేట్: సీనియర్ పాత్రికేయులు శాంతారామ్, ఆయన సతీమణి లత ఆధ్వర్యంలో సంఘ సేవకుడు, ఎంఆర్‌పీఎస్ మాజీ కార్యదర్శి దివంగత కే.రాజెల్లయ్య జ్ఞాపకార్థం తల్లిదండ్రులు లేని 40 మంది పేద విద్యార్థులకు చాచానెహ్రూ నగర్ కమ్యూనిటీ హాలులో జరిగిన కార్యక్రమానికి బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ టి.రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని అందజేశారు. బీజేపీ దళిత మోర్చా కార్యదర్శి జీ.స్పందన, జీ.రమేశ్, ప్లాన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎ.పద్మ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

● ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

బన్సీలాల్‌పేట్ : ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బన్సీలాల్‌పేట్, ప్లాన్ ఇండియా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చాచానెహ్రూనగర్‌లో 'బడిబాట' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీఆర్టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డి.సుదర్శన్‌బాబు మాట్లాడుతూ అనుభజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్, కంప్యూటర్ తరగతులు తదితర అన్ని సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా లభిస్తున్నాయని వారు వివరించారు. ప్రైవేట్ స్కూళ్లు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, దాని వలన పిల్లల చదువు కోసం మధ్య తరగతి తల్లిదండ్రులపై ఆర్థికంగా భారం పడుతున్నదన్న విషయాన్ని గుర్తించాలని కోరారు.

● యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

అడ్డగుట్ట: పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాయిశంకర్ అన్నారు. యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అడ్డగుట్టలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

● ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

చిన్నారులకు బుక్స్ పంపిణీ చేస్తున్న ఆదం సంతోష్‌కుమార్

అడ్డగుట్ట : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. అడ్డగుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొంత మంది చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. అనంతరం ఆదం సంతోష్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి విద్యనభ్యసించి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంటా రాజుసాగర్, జాఫర్, నాగభూషణం, అనంత కృష్ణ, నవీన్, రాములు, రామలీల, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ సాయిశంకర్ మాట్లాడుతూ... బడిలో ఉండాల్సిన పిల్లలు బడిలోనే ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సుమతి, సుష్మలత, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఓల్డ్ కస్టమ్స్ బస్తీలోని ప్రభుత్వ బడిలో..

బేగంపేట్‌లోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్‌ను అందజేస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి

బేగంపేట్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి అన్నారు. బేగంపేట్ డివిజన్‌లోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కూల్ యూనిఫామ్స్, నోట్‌బుక్స్, పుస్తకాలను పంపిణీ చేశారు.

నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరభాస్యం

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని ఓల్డ్ నల్లగుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నబత్తిని శౌరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కణితి తొలగింపు: 45 ఏండ్ల మహిళ పొత్తి కడుపులో నుంచి 10*6 మీటర్ల పరిమాణంలో ఉన్న కణితిని బేగంపేట్ మెడికవర్ వైద్యులు విజయవంతంగా తొలగించారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రీమన్నారాయణ యర్రారపు ఆధ్వర్యంలో వైద్యుల బృందం ఈ సర్జరీని నాలుగు గంటల పాటు నిర్వహించి ఈ కణితిని తొలగించారు. –అమీర్‌పేట్

1962 అంబులెన్స్‌లో పైలట్, డ్రైవర్ ఉద్యోగాలకు దరఖాస్తులు

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 14 : పశు సంచార వైద్య సేవ లందించే 1962 అంబులెన్స్‌లో పైలట్, డ్రైవర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్‌షాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
10వ తరగతి పాసై, 23 నుంచి 35 సంవత్సరాలలోపు వయసున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జీరాక్స్ సెట్‌తో ఇంటర్వ్యూకి హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9000001674 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

బేగంపేట్: విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న బీజేపీ నాయకుడు రాజశేఖర్ రెడ్డి తదితరులు

బేగంపేట్: చాచానెహ్రూనగర్‌లో నిర్వహించిన 'బడిబాట' ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అడ్డగుట్ట: బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సాయిశంకర్, ఉపాధ్యాయులు.